# వాస్తవం

ఆదివారం
15.03.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


ప్రజల కోసమే.. ఆశీర్వాద యాత్ర



6లో..

# జస్టిస్ రమణ మీకిది తగునా?

## వివాదాస్పదంగా మారిన మాజీ సీజేఐ వ్యవహారం

» రాజకీయ పార్టీ నేత అభినందన సభలో పాల్గొనడం ఏంటి?

» కష్టపడే నేతలకు పదవులు ఇవ్వాలని ఓ రాజకీయ పార్టీ అధినేతకు సలహాలు ఇవ్వడం ఏంటి?

6లో..

- తెలుగుదేశం పార్టీతో ఉన్న లింకేంటి?
- విమర్శలకు తావిస్తోన్న జస్టిస్ ఎన్వీ రమణ తీరు



భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టుకు 48వ చీఫ్ జస్టిస్‌గా తెలుగువారైన జస్టిస్ ఎన్వీ రమణ పనిచేసిన విషయం తెల్సిందే.దేశ అత్యున్నత న్యాయస్థానానికి సీజేఐగా ఒక తెలుగువారు పనిచేయడం తెలుగువారందరికీ గౌరవంగా భావించాం. అయితే సీజేఐగా జస్టిస్ రమణ పదవీకాలం ముగిసిన అనంతరం ఆయన కొన్ని సభలు సమావేశాలకు హాజరవుతున్నారు. ముఖ్యంగా అమరావతి రైతుల ఉద్యమాలు,తెలుగు భాష ఉద్ధరణ వంటి అంశాల విషయాల్లో నిర్వహిస్తున్న సభలకు మాజీ సీజేఐ జస్టిస్ రమణ హాజరవుతూ పలు అంశాల మీద మాట్లాడుతున్న తీరు వివాదాలకు దారితీస్తున్న విషయం తెల్సిందే.తాజాగా జస్టిస్ రమణ తెలుగుదేశం పార్టీ నిర్వహించిన కార్యక్రమానికి హాజరై చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.




కె.ఆర్ ఉన్నమాట


## గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

**గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు**

**కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో ఇబ్బంది ఉంది**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు వెల్లడిం చారు.



6లో..

## వేతనాలు అందక 108 సిబ్బంది వెతలు




3లో..

ప్రాణం నిలిపెటోళ్లపైనే నిర్లక్ష్యమా?

## యుద్ధంపై భయపడకండి

**యుద్ధం ఎఫెక్ట్‌పై భయాందోళనలు సృష్టిస్తున్న కాంగ్రెస్**

**మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది**

**కాంగ్రెస్‌కు దేశం గురించి ఎలాంటి విజన్ లేదు**

**అస్సాంలో ప్రధానమంత్రి మోదీ**

**సిల్చార్**: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (చీఝతీవఅఅతీఋ వీశీఎఱ) అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు.'ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల



పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైంది. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారింది' అని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పు పట్టారు. మోదీని దూషించడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవ కాశాలు కల్పించిందని పేర్కొన్నారు.

## సోనమ్ వాంగ్‌చుక్ నిర్బంధం రద్దు

**కేంద్రం కీలక నిర్ణయం**

**న్యూఢిల్లీ:** ప్రముఖ పర్యావరణ ఉద్యమ కారుడు సోనమ్ వాంగ్‌చుక్ నిర్బంధాన్ని రద్దు చేస్తూ కేంద్రం శనివారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. లద్దాఖ్‌లో జరిగిన హింసా త్మక ఘటనలకు సంబంధించి హింసను ప్రేరేపించారనే ఆరోపణలపై గత ఏడాది సెప్టెంబర్ 26న వాంగ్ చుక్‌ను నిర్బం ధంలోకి తీసుకున్నారు. జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టయిన ఆయన అప్ప ట్నించి జోధ్‌పూర్ జైలులో ఉంటున్నారు. హింసాత్మక ఘటనల అనంతరం శాంతిభద్రతల దృష్ట్యా ఆయనను నిర్బంధంలోకి తీసుసుకున్నట్టు దీనిపై కేంద్రం వివరణ ఇచ్చింది. లద్దా ఖ్‌లో శాంతియుత వాతావరణం, సుస్థి రత, పరస్పర విశ్వాసాన్ని పాదుకొలిపేం దుకు, భాగస్వామ్య పక్షాలతో అర్థవంత మైన చర్చలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్రం తాజాగా ప్రకటించింది. ఈ లక్ష్య సాధన కోసం తగిన పరిశీలన అనంతరం జాతీయ భద్రతా చట్టం కింద తమకు సంక్రమించిన అధికారులను ఉపయోగించుకుని వాంగ్‌చుక్ నిర్బం ధాన్ని రద్దు చేయాలని నిర్ణయించినట్టు తెలిపింది. తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపింది. లద్దాక్ ప్రజల ఆకాంక్షలు, ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని భాగస్వామ్య పక్షాలు, కమ్యూనిటీ లీడర్లతో చర్చలు జరుపుతున్నట్టు తెలిపింది.లేహ్‌లో గత ఏడాది సెప్టెంబర్‌లో ఆందోళనలు చోటు చేసుకున్నాయి. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లోకి చేర్చాలని, రాష్ట్ర హోదా కల్పించాలనే డిమాండ్లతో చేపట్టిన



ఈ ఆందోళనలు హింసాత్మకంగా మార డంతో నలుగురు చనిపోగా, సుమారు 90 మంది గాయపడ్డారు. హింసను ప్రేరే పించారంటూ వాంగ్‌చుక్‌ను నిర్బం ధంలోకి తీసుకున్నారు. సోనమ్ వాం గ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి బాగోలేదని, వీలైతే ఆయన నిర్బంధాన్ని సమీక్షించాలని కేం ద్రానికి సుప్రీంకోర్టు ఇటీవల సూచిం చింది.

## పెట్రోల్‌ను లూజ్‌గా అమ్మడం నిలిపేయండి

**పెట్రోల్ పంపులకు కేంద్రం వార్నింగ్**

ఇరాన్‌పై ఇజ్రాయెల్ , అమెరికా యుద్ధం నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందంటూ జరుగుతున్న ప్రచారా నికి తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ముందు జాగ్రత్తగా పెట్రోల్ , డీజిల్‌ను.. సీసాలు, డబ్బాలు లాంటి విడి పాత్రలలో నిల్వ చేసుకోవడంపై కేంద్ర పెట్రోలియం, సహ జ వాయువుల మంత్రిత్వ శాఖ ఓ ప్రకట న జారీచేసింది. అదే సమయంలో దేశ వ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇం ధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎవ రూ ఆందోళన చెందాల్సిన అవసరం లేద ని తెలిపింది.ఇటీవల తమిళనాడులోని ఒక రిటైల్ అవుట్‌లెట్‌లో వినియో గదారుడికి లూజ్ కంటైనర్‌లో పెట్రోల్ పోసిన విషయం తమ దృష్టికి వచ్చిందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భద్రతా నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, అందుకే ఆ పెట్రోల్ బంక్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, సం బంధిత యాజమాన్యంపై చర్యలు తీసు కున్నామని వెల్లడించింది. ఇలాంటి చర్య లు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నది.ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని రిటైల్ అవుట్‌లెట్‌లు, డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. ఇంధనాన్ని సరఫరా చేసేట



ప్పుడు భద్రతా మార్గదర్శకాలను కచ్చితం గా పాటించాలని, నిబంధనలను ఉల్లం ఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించింది. పెట్రోల్ వంటి మండే స్వభావం ఉన్న ఇంధనాన్ని అసురక్షిత పద్ధతుల్లో నిల్వ చేయడంవల్ల తీవ్రమైన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయంలో బాధ్య తాయుతంగా వ్యవహరించాలని కేంద్రం సూచించింది.

# నిజాయితీకి నిదర్శనం

**వేములవాడ భీమేశ్వర ఆలయంలో సానిటేషన్ కార్మికురాలు నాగమణికి ఘన సత్కారం**

**వాస్తవం : వేములవాడ**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన సానిటేషన్ కార్మికురాలు డబ్బు నాగమణిని ఆలయ అధికారులు శనివారం ఘనంగా సత్కరించారు.ఇటీవల వరంగల్ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన రేసు సతీష్ అనే భక్తుడు స్వామివారి దర్శనార్థం ఆలయానికి వచ్చిన సమయంలో సుమారు నాలుగు తులాల బంగారు బ్రాస్లెట్‌ను (అంచనా విలువ సుమారు రూ. 8 లక్షలు) ఆలయంలో ఎక్కడో పోగొట్టుకున్నారు. ఆలయంలో సానిటేషన్ పనులు నిర్వహిస్తున్న డబ్బు నాగమణి ఆ బ్రాస్లెట్‌ను గుర్తించి ఆలయ అధికారులకు అప్పగించారు. అనంతరం ఆలయ అధికారులు భక్తుడు రేసు సతీష్‌ను సంప్రదించి ఆయనకు ఆ బ్రాస్లెట్‌ను సురక్షితంగా తిరిగి అందజేశారు.నిజాయితీగా వ్యవహరించిన నాగమణి సేవలను ప్రశంసిస్తూ ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి నాగమణి ని ప్రత్యేకంగా సత్కరించారు. ఆలయం తరపున ఒక చీరను అందజేయడంతో పాటు ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి వ్యక్తిగతంగా మరో చీరను కూడా అందించి అభినందించారు.గత కొన్ని సంవత్సరాలుగా ఆలయంలో సానిటేషన్ సేవలు అందిస్తు నిజాయితీతో విధులు నిర్వహిస్తున్న నాగమణి వంటి సిబ్బంది ఆలయానికి గర్వకారణమని ఆలయ ఈవో రమా దేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే



**వాస్తవం : వేములవాడ**


వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేని ఆలయ అర్చకులు స్వస్తి వచనాలతో ఘనంగా స్వాగతించారు. అనంతరం ఆయన స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం అందజేశారు.ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి ఎమ్మెల్యేకు స్వామివారి లడ్డు ప్రసాదం అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైట్ పనిచేయక సుందరసాల గ్రామస్తుల అవస్థలు

**పట్టింపులేని అధికారులు.. గ్రామస్తుల ఇబ్బందులు**

**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

చెన్నూర్ మండలం సుందరశాల గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సక్కపేట గ్రామంలో ఉన్న ఏకైక సెంట్రల్ లైట్ కొంతకాలంగా పనిచేయడం లేదు. ఈ విషయంపై సంబంధిత కాంట్రాక్టర్‌కు పలుమార్లు తెలియజేసినా నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో గ్రామస్తులు రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పై అధికారులు స్పందించి వెంటనే సెంట్రల్ లైట్‌ను మరమ్మతు చేయించి గ్రామ ప్రజలకు సౌకర్యం కల్పించాలని సుందరశాల గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ కస్తూరి వినోద్ కుమార్, గ్రామస్తులు కోరుతున్నారు.



## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**వాస్తవం : సిరిసిల్ల**

పదవ తరగతి పరీక్షల సందర్భంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని గీతనగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కుసుమ రామయ్య పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే క్షేత్రస్థాయిలో పరిశీలించి,పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడుతున్న తీరును సమీక్షించి,కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 34 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్షలు సజావుగా,అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగడానికి 144 సెక్షన్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ప్రజలందరూ సహకరించాలని కోరారు.జిల్లా ఎస్పీతో సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి, పట్టణ సిఐ శ్రీనివాస్ ఉన్నారు.

## లక్ష్మణ్ చందాలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**వాస్తవం:లక్ష్మణ చందా**

లక్ష్మణ్ చందా మండలం కేంద్రంలో రూ 1.83 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధిపనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్‌ను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు చిన్నయ్య, గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, మాజీ ఎంపీపీ అద్వాల రమేష్ , మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, ఉపసర్పంచ్ వర్న రవి, నాయకులు రంజిత్, సురేష్, రవి, పోశెట్టి,తో పాటు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, జిల్లా మండల అధికారులు, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేత



**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫాను చెన్నూర్ మున్సిపల్ చైర్మన్ పెద్దింటి పద్మ,ఆ వార్డు కౌన్సిలర్స్ సుద్దపల్లి సునీత,అంబటి శంకర్ 3,9 వ వార్డు ప్రజలకు రంజాన్ తోఫాను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయిన పెద్దింటి శ్రీనివాస్,సుశీల్ కుమార్, సలీం,మాజీ వార్డు మెంబర్ వహీద్,ఇక్బాల్,నరహరి సుదర్శన్ పాల్గొన్నారు.




## బీడీ కార్మికుల పెన్షన్ కోసం దరఖాస్తులు



**వాస్తవం:లక్ష్మణ చందా :** తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్నలక్ష్మణ్ చందా మండల కేంద్రంలోని ప్రజా ప్రెస్ క్లబ్ విలేకరుల స మావేశంలో మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో పనిచేసే ప్రతి ఒ క్క కాలగిరి తమ యొక్క అపాయింట్మెంట్ లెటర్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లు టేకేదార్‌కి అందజేసి, వీటిని టేకేదార్ తమ యొక్క హెడ్ ఆఫీస్‌లలో అ ందజేయాలని సూచించారు.

# వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ పూర్తి

**వాస్తవం : కాటారం**





కాటారం మండలంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు నిర్వహించిన రెండవ విడత ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో మండలంలోని పలు గ్రామపంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు పాల్గొని గ్రామ అభివృద్ధికి అవసరమైన వివిధ అంశాలపై అవగాహన పొందారు. చివరి రోజు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్డీజీలు), గ్రామ అభివృద్ధిలో గ్రామ సంఘాల పాత్ర, ఆదర్శ గ్రామ నిర్మాణం వంటి ముఖ్యమైన అంశాలపై వార్డు సభ్యులకు వివరంగా అవగాహన కల్పించారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవం తంగా అమలు చేయడంలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో ముఖ్యమని శిక్షకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీఓటీ శిక్షకులు డి. రాజశేఖర్, పందిరి శ్రీనివాస్, కర్ణకంటి నరేష్ వార్డు సభ్య లకు శిక్షణ అందించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భం గా శిక్షణ పొందిన వార్డు సభ్యులు టీఓటీ శిక్షకులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండలానికి చెందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ



**వాస్తవం:సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు పదో తరగతి పరీక్ష కేంద్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని కుసుమరామయ్య ఉన్నత పాఠశాల, నెహ్రూ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో కల్పించిన సౌకర్యాలను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.

# పరిసరాల పరిశుభ్రతతో ప్రశాంతత

**కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛత కార్యక్రమం**

**జనోదయ : చెన్నూరు ఆర్సీ, మార్చి 14 :**





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా నేడు కోటపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ మరియు కోటపల్లి ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అందరూ సమిష్టిగా నడుంబిగించి స్టేషన్ పరిసరాలను అద్దంలా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా అధికారులు మరియు సిబ్బంది స్వయంగా శ్రమదానం చేస్తూ, స్టేషన్ లోపల మరియు వెలుపల ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రత పట్ల తమ నిబద్ధతను చాటారు. ఈ కార్య క్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అస్తవ్యస్తంగా పెరిగిన పిచ్చి మొక్కలను, ముళ్ల పొదలను తొలగించి ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. కేవలం పరిసరాలనే కాకుండా, స్టేషన్‌లోని రికార్డులను సైతం క్రమపద్ధతిలో సర్దుతూ, దుమ్ము ధూళి లేకుండా శుభ్రపరిచారు. విధి నిర్వహణలో నిరంతరం బిజీగా ఉండే సిబ్బంది, సామాజిక బాధ్యతగా భావించి ఈ స్వచ్ఛత యజ్ఞంలో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా సీఐ కృష్ణ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు మరియు ప్రజలకు ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సమ స్యలతో స్టేషన్‌కు వచ్చే వారు ఇక్కడి పరిసరాలను చూసి మానసిక ప్రశాంతత పొందేలా ఉండాలని, అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ స్వచ్ఛత దిశగా అడుగులు వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం పని ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, ప్రజల్లో పోలీసుల పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉప కాలువను పరిశీలించిన ఆది శ్రీనివాస్



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం లోని రామన్నపేట గ్రామంలో డి4 ఉప కాలువను, చందుర్తి ప్రాజెక్టు, మల్యాల గ్రామంలోని పంప్ హౌస్ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. రామన్నపేట గ్రామంలోని డి4 కాలువ మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 21 లక్షల మంజూరు చేయించారు. రైతులకు సాగునీరు సజావుగా సరఫరా చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆది శ్రీని వాస్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రాణం నిలిపెటోళ్లపైనే నిర్లక్ష్యమా?

## వేతనాలు అందక 108 సిబ్బంది వెతలు

**వాస్తవం:హుస్నాబాద్ :**





ఆరు నెలలుగా వేతనాలు అందక 108 సిబ్బంది? తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించబడి, ప్రజల ప్రాణాలను కాపాడే అత్యవసర వైద్య సేవలైన 108 అంబులెన్స్ సేవల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఆరు నెలల నుండి జీతాలు సకాలంలో రాకపోవడంతో ఉద్యోగుల కుటుంబాలు మానసిక ఆందోళనకు గురవుతున్నట్లు పగలు, రాత్రి తేడా లేకుండా ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితుల్లో ప్రజలకు సేవలందిస్తూ ప్రాణాలను రక్షిస్తున్న 108 ఉద్యోగుల జీతాల పట్ల ప్రజా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. జీతాలు ఆలస్యం కావడం వల్ల పిల్లల చదువులు, ఇళ్ల అద్దెలు, బ్యాంకు లోన్లు, మరియు కుటుంబ అవసరాలు తీర్చుకోవడం కోసం అప్పులు చేసి అవసరాలు తీర్చుకుంటున్నారు. అత్యవసర వైద్య సేవలలో కీలక పాత్ర పోషిస్తున్న 108 ఉద్యోగుల్లో పేద, మధ్య తరగతి వారే ఎక్కువ శాతం మంది ఉండటం వల్ల తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన సమయంలో జీతాలు వస్తే మరింత ఉత్సాహంగా క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉత్సాహం చూపుతారు. కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి నెలా ఒకటవ తేదీన జీతాలను చెల్లించేలా స్పష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్యోగుల నుంచి ప్రజా ప్రభుత్వానికి విజ్ఞప్తులు వెళ్తున్నాయి. 108 సర్వీసులు అందించే సంస్థకు ప్రభుత్వం తరపు నుంచి సకాలంలో విడుదల కావలసిన నిధులు చాలా ఆలస్యంగా అందుతున్నాయి. గత కొంతకాలంగా ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు రావడం లేదు. దీంతో నిర్వహణ భారంగా మారింది. ఇకనైనా ప్రభుత్వం దీనిని గమనించి నిధులు విడుదల చేయాలని వేడుకుంటున్నారు.

# వాలీబాల్ జాతీయ స్థాయి పోటీకి ఎంపిక



**వాస్తవం : చందుర్తి**

ఈనెల 15 నుండి 20వ తారీకు వరకు ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో జరగబోయే తెలంగాణ రాష్ట్రం తరపున చందుర్తి మండలం లోని మల్యాల గ్రామస్తుడైన ఎస్ వేణు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికయ్యాడు. తెలంగాణ రాష్ట్రం తరపున వేణు సెలెక్ట్ అయినందుకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నమనేని శ్రీకుమార్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి రాందాస్, తదితరులు అభినందించారు.

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి**

**వాస్తవం : సిరిసిల్ల**

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్ ఏరియాలో శనివారం ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ నిరంతరం మహిళా హక్కుల కొరకు పోరాడుతున్న అఖిల భారత ప్రజాతంత్ర



మహిళా సంఘంలో మహిళలందరూ సభ్యులుగా చేరి సంఘం బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్నా కూడా మహిళలు ఒంటరిగా స్వతంత్రంగా తిరిగే పరిస్థితి రాలే దు.మహిళను మనిషిగా చూసే స మాజం రావాలని అప్పుడే మహిళకు తగిన గౌరవం లభిస్తుందని మల్లు లక్ష్మి అన్నారు. కార్యక్రమంలో ఐద్వా రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల, నాయకురాలు సూ రం పద్మ, ఆడెపు రజిత, గడప మా ధవి, నేలపెల్లి శ్యామల, గుర జాల మమత, మల్లారపు నర్సవ్వ, రూప, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**వాస్తవం : వేములవాడ**

జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవాన్ని వేములవాడలో శనివారంఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రాజన్న ఆలయ అనుబంధ దేవాలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు.అలాగే పట్టణంలోని మహంకాళి చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరించి,కేక్ కట్ చేసి ఘనంగా సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ పెంటల మహేష్,వేములవాడ నియోజక వర్గ నాయకులు నేరెళ్ళ నరేష్ గౌడ్, కొలగాని చందు, పవన్, చింతపంటి సాయికృష్ణ, ఎడెల్లి హర్షక్, మేడిశెట్టి రోహిత్, శ్రవణ్, సాయి కిరణ్, దుమాల మనోజ్, షాదుల్ల, కామని ప్రశాంత్ పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట

**ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**చర్ల : వాస్తవం**

చర్ల మండలం లింగాపురం పాడు గ్రామంలో మూడు రోజులుగా నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట పండుగ అంగరంగ వైభవంగా వేద మంత్రోత్సవాల నడుమ శనివారం ఘనంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరై



పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో శ్రీసీతారామ చంద్ర స్వామి ఆలయ నిర్మించడం ఎంతో సంతోషకరమన్నారు. మండలంలోని దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించడం, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి అనుగ్రహం గ్రామ ప్రజలపై ఉండాలని అన్నారు. భక్తుల కోసం అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, మం డల ప్రజలు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.



## ఎస్టీఎల్లో పర్మిషనే లేదు హౌస్ నెంబర్స్ ఎలా వస్తున్నాయి

**జోగిపేటలో ఏమిటి నిర్వాకం?**



**వాస్తవం : ఆందోల్**

ఓ పక్క అధికారులు ఎఫ్టిఎల్లో బఫర్ జోన్ లోపర్మిషన్లు ఇస్తలేరు మరి ఆయా భౌ లా అంతస్తులకు ఇంటి నెంబర్ ఎలా వస్తున్నాయని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంకేముంది పర్మిషన్ లేకుండానే బంగ్లాలు కట్టడం కట్టినాక వాళ్లే ఇంటి నెంబర్లు ఇస్తున్నారని నమ్మకం ఏర్పడుతుంది జోగిపేటలో. దీంతో పట్టణం లోని రహదారి వెంట ఏ ఒక్క బిల్డింగ్ కూడా పర్మిషన్ లేదు. అయినా ఇంటి నెంబర్లు వస్తాయి. అంటే ఏపాటిగా అవినీతి జరుగుతుందో తెలుసుకోవచ్చు. అనామకులకు మాత్రం నిర్మాణాలు చేపట్టకుండా చేస్తారు. ఇదేనా అధికారుల తీరు అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందరికీ ఒకే న్యాయం ఉండాలని వారు అనుకుంటున్నారు.

# చింతలపల్లెలో తొలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**పేదవారి ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**వాస్తవం : ఎల్కతుర్తి**

ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లె గ్రామంలో తొలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ హాజరై గృహప్రవేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బుసరి రామారావు –రమ దంపతులు తమ సొంత ఇంటిలోకి అడుగుపెట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుకినే సంతాజీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని



అన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేయడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని, ప్రతి పేదవాడి ఇంటి కల నెరవేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇల్లు లభించడం తమ కుటుంబానికి ఎంతో ఆనందకరమైన విషయమని లబ్ధిదారులు బుసరి రామారావు, రమ తెలిపారు. "మా సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది" అని వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హింగే సంతాజీ, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, లోలేట చిరంజీవి, అంబీరు గోపాల్, కుడితాడి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు హాజరయ్యారు. గ్రామంలో తొలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం జరగడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.



# మహిళా గ్రూపు డబ్బుల విషయంలో గొడవ

### కర్రలతో కొట్టుకున్న మహిళలు

**వాస్తవం : అందోల్**

మహిళా గ్రూపు డబ్బుల విషయంలో ఇరు వర్గాల మహిళలు కలలతో కొట్టుకున్న సంఘటన జోగిపేట పట్టణంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం. పట్టణంలోని మార్కెట్ కమిటీ గంజిలో ప్రతి నెల మహిళా గ్రూపులు సమావేశం అవుతారు, ఎప్పటిలాగే సమావేశమైన మహిళలు 4 వేల రూపాయల విషయంలో ఇచ్చాను అని ఒకరు ఇవ్వలేదని ఒకరు గొడవపడ్డారు. ఘర్షణ పెద్దది కావడంతో ఏకంగా కర్రలతో కొట్టుకున్నారు. ఇందులో బుడగ జంగాలకు చెందిన టేకు సాయమ్మ, టేకు లక్ష్మి టేకు వనిత, మంజుల,వడ్డెర కులానికి చెందిన సంకు లక్ష్మి, వడ్డే ఎంకమ్మ, వడ్డె సంతోషా, మక్కల లక్ష్మి, దాడులకు దిగారు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఇరువురికి గాయాలయ్యాయి ఇందులో ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో ఆమెను సంగారెడ్డి హాస్పిటల్ అక్కడి నుంచి హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జోగిపేట పోలీసులు తెలిపారు.



# జోగిపేట్‌లో ఇఫ్తార్ విందు

### హాజరైన మంత్రి దామోదర్



**వాస్తవం : ఆందోల్**

మైనార్టీ సోదరులకు పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ప్రభుత్వపరంగా శనివారం నాడు సోదరులకు ఇఫ్తార్ విందు శ్రీరామ ఫంక్షన్ హాల్ లో ఇఫ్తార్ విందు ఇచ్చారు. దీనికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై మైనార్టీ సోదరులతో కలిసి ప్రార్థనలుచేశారు, అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొని వారికి పళ్ళు తినిపించారు. అంతకుముందు మైనార్టీ మహిళ మణులకు ఆయన చేతుల మీదుగా రంజాన్ కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ చిట్టిబాబు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం

### జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి

**వాస్తవం : రాజేంద్రనగర్**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆయన అత్తాపూర్ డిసి సమ్మయ్య, జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి పర్యటించారు. ఎలక్ట్రానిక్ ఈ వేస్ట్ డ్రైవ్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న జోనల్ కమిషనర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు జోనల్ పరిధిలో ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించడానికి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ- వ్యర్థాలు అనగా పాత టీవీలు, రిఫ్రిజిరేటర్లు, కంప్యూటర్లు, బ్యాటరీ, మొబైల్స్ మొదలైనవి సిబ్బంది సేకరిస్తారని తెలిపా రు. వీటిని అధికారిక ప్రాసెసింగ్ కేంద్రాలకు తరలిస్తామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణలో భాగంగా ఎలక్ట్రానిక్ వస్తువులను శాస్త్రీయంగా నిర్వీర్యం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నా రు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని జనప్రియ అపార్ట్మెంట్, రాజపుష్ప అపార్ట్మెంట్, హైదర్గూడాతో పాటు ఆరు వార్డులలో ఈ-వే స్టేజ్ ను స్వీకరించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రజలు ఇచ్చే ఎలక్ట్రానిక్ వస్తువుల పరిమాణాన్ని బట్టి తగిన విధంగా షాపింగ్ కూపన్లను పొందవచ్చు అన్నారు. నిత్యవసర వస్తువులకు సంబంధించిన సూపర్ మార్కెట్ కూపన్లు, సెల్ఫోన్ రీఛార్జి కూపన్లు పొందే ఆస్కారం ఉంటుందన్నారు. సిబ్బంది ఎలక్ట్రానిక్ వస్తువులను స్వీకరించి వారి మొబైల్ నెంబర్, ఇమెయిల్ ఐడి తీసుకుంటారని తెలిపారు. అప్పటికప్పుడే ఆన్లైన్లో ఈమెయిల్ కి రివార్డ్స్ పాయింట్స్ పంపించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సర్టిఫికెట్ కూడా ఈమెయిల్ ద్వారానే లభిస్తుందని సూచించారు. అంతేకాకుండా ఆదివారం రోజున కూడా ఎలక్ట్రానిక్ వేస్ట్ డ్రైవ్ ర్యాలీ హుడా కాలనీ, అత్తాపూర్ సర్కిల్ లోని పలు ప్రాంతాలలో చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# జైపూర్ మండల్ కాన్కూర్‌లో వింత ఘటన



**వాస్తవం : జైపూర్ మార్చి 14**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం కాన్కూర్‌లో వింత ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన యాదవ నేని మల్లేష్‌కు చెందిన మేక ఒకే కాన్పులో 4 పిల్లలకు జన్మించింది. 2 ఆడ 2 మొగ పిల్లలకు జన్మనిచ్చింది అన్ని పిల్లలు ఆరోగ్యంగా ఉండటంతో రైతు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాలలో ఉన్న ప్రజలు ఇదేదో వింతగా ఉంది అని భారీ సంఖ్యలో చూడడానికి రావటం జరిగింది.

# ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వాస్తవం : మంచిర్యాల ప్రతినిధి**



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎల్ పి జి సిలిండర్లు సరఫరా చేస్తామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో డి సి పి భాస్కర్, జిల్లా అదనప కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, ఎ సి పి ప్రకాష్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఎల్ పి.జి డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు అవసరానికి సరిపడా అందుబాటులో ఉన్నాయని, సిలిండర్ల బుకింగ్, నిల్వలపై సమీక్షిస్తున్నామని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీలు, గోదాముల వద్దకు వెళ్లకుండా ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని తెలిపారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో వినియోగదారులు డెలివరీ బాయ్‌కు ఓ టి పి చెప్పి సహకరించాలని, హోటల్, రెస్టారెంట్లలో వాణిజ్య సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు ఉపయోగించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల విషయంలో ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్ మార్కెట్ లో సిలిండర్లను విక్రయించాలని చూస్తే నిత్యవసరల సరుకుల చట్టం 1955 క్రింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్ పి జి వినియోగదారులు కె వై సి తప్పనిసరిగా చేసుకోవాలని, గ్యాస్ ఏజెన్సీల వద్ద, ఆన్ లైన్, గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్, యాప్ లో, గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**వాస్తవం : తిరుమలగిరి**

జనసేన పార్టీ 13 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలో ఎక్స్ రోడ్ వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ముఖ్య నాయకులు దుబ్బాక అశోక్ గౌడ్, మండల నాయకులు గిలకత్తుల వెంకన్న గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ కంటెస్టెడ్ అభ్యర్థి గంట వనజ లక్ష్మణ్, పార్టీ కార్యకర్తలు మద్దెల దీపు, అల్లే ప్రశాంత్, అనిల్, కాటమల్ల సోహన్, కారిపాటి విజయ్ పాల్గొన్నారు.

# జస్టిస్ రమణ మీకిది తగునా?

## వివాదాస్పదంగా మారిన మాజీ సీజేఐ వ్యవహారం

» రాజకీయ పార్టీ నేత అభినందన సభలో పాల్గొనడం ఏంటి?

» కష్టపడే నేతలకు పదవులు ఇవ్వాలని ఓ రాజకీయ పార్టీ అధినేతకు సలహాలు ఇవ్వడం ఏంటి?

- తెలుగుదేశం పార్టీతో ఉన్న లింకేంటి?
- విమర్శలకు తావిస్తోన్న జస్టిస్ ఎన్వీ రమణ తీరు



**భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టుకు 48వ చీఫ్ జస్టిస్‌గా తెలుగువారైన జస్టిస్ ఎన్వీ రమణ పనిచేసిన విషయం తెల్సిందే.దేశ అత్యున్నత న్యాయస్థానానికి సీజేఐగా ఒక తెలుగువారు పనిచేయడం తెలుగువారందరికీ గౌరవంగా భావించాం. అయితే సీజేఐగా జస్టిస్ రమణ పదవీకాలం ముగిసిన అనంతరం ఆయన కొన్ని సభలు సమావేశాలకు హాజరవుతున్నారు. ముఖ్యంగా అమరావతి రైతుల ఉద్యమాలు,తెలుగు భాష ఉద్ధరణ వంటి అంశాల విషయాల్లో నిర్వహిస్తున్న సభలకు మాజీ సీజేఐ జస్టిస్ రమణ హాజరవుతూ పలు అంశాల మీద మాట్లాడుతున్న తీరు వివాదాలకు దారితీస్తున్న విషయం తెల్సిందే.తాజాగా జస్టిస్ రమణ తెలుగుదేశం పార్టీ నిర్వహించిన కార్యక్రమానికి హాజరై చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.**




**భారత దేశ** అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టుకు 48వ చీఫ్ జస్టిస్‌గా తెలుగువారైన జస్టిస్ ఎన్వీ రమణ పనిచేసిన విషయం తెల్సిందే.దేశ అత్యున్నత న్యాయస్థానానికి సీజేఐగా ఒక తెలుగు వారు పనిచేయడం తెలుగువారందరికీ గౌరవంగా భావించాం.అయితే సీజేఐగా జస్టిస్ రమణ పదవీకాలం ముగిసిన అనంతరం ఆయన కొన్ని సభలు సమావేశాలకు హాజరవుతున్నారు. ముఖ్యంగా అమరావతి రైతుల ఉద్యమాలు,తెలుగు భాష ఉద్ధరణ వంటి అంశాల విషయాల్లో నిర్వహిస్తున్న సభలకు మాజీ సీజేఐ జస్టిస్ రమణ హాజరవుతూ పలు అంశాల మీద మాట్లాడుతున్న తీరు వివాదాలకు దారితీస్తున్న విషయం తెల్సిందే. తాజాగా జస్టిస్ రమణ తెలుగుదేశం పార్టీ నేతలు నిర్వహించిన కార్యక్రమానికి హాజరై చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.వాస్తవానికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టుతోపాటు రాష్ట్ర హైకోర్టు జస్టిస్‌లు,శాసనసభా పతులు, రాష్ట్రపతులు,గవర్నర్‌లు,ఎన్నికల కమిషనర్లు వంటి పదవులపై దేశ పౌరులకు అపార గౌరవం ఉంటుంది.వారు పదవుల్లో ఉన్నప్పుడు..పదవీ విరమణ అనంతరం వారి ప్రభావం ప్రజలపై తప్పక ఉంటుంది.ఒక్కసారి ఇలాంటి పదవులను అలంకరించిన తర్వాత రాగద్వేషాలకు అతీతంగా, నిజాయితీగా,నిష్పక్షపాతంగా ఉంటూ ప్రజల్లో ఆ స్థానానికి గౌరవాన్ని పెంపొందిస్తుంటారు.అయితే ఈ పదవుల విరమణ అనంతరం కూడా వారు తాము అధిరోహించిన అత్యున్నత స్థానాల గౌరవాన్ని కాపాడటం అనేది వారి బాధ్యతగా గుర్తిస్తారు.అయితే మాజీ సీజేఐ జస్టిస్ రమణ పదవీ విరమణ అనంతరం ఆయన హాజరవుతున్న కార్యక్రమాలు,చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా విస్మయానికి గురిచేస్తున్నాయి.అమరావతి రైతుల విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు గతంలో వివాదాస్పదంగా మారిన విషయం తెల్సిందే.ఓ మాజీ సీఎంని టార్గెట్‌గా చేసుకుని ఆయన మాట్లాడిన తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి.తాజాగా తెలుగుదేశం నాయకుడు ఎన్ఆర్ కోమటి జయరాంకు సంబంధించిన కార్యక్రమంలో జస్టిస్ ఎన్వీ రమణ హాజరయ్యారు.ఇది ఓ రాజకీయ పార్టీకి సంబంధించి కార్యక్రమం.ఈ కార్యక్రమానికి ఓ మాజీ సీజేఐ హాజరవ్వడం ఆశ్చర్యకరంగా ఉంది. నార్త్ అమెరికాలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా కోమటి జయరాం అనే ఎన్ఆర్ఐని చంద్రబాబు సర్కార్ నియమించింది.ఈ కోమటి జయరాం గడిచిన ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం అధికారంలోకి రావడానికి అమెరికా నుంచి వచ్చి ఏపీలో మకాం వేసి పనిచేసిన విషయం తెల్సిందే. ఆ సందర్భంగా కోమటి జయరాం ఎన్ఆర్ఐల సమావేశంలో మాట్లాడుతూ ఓటర్లను వెదవలుగా అభివర్ణించిన వీడియో ఒకటి బయటకు వచ్చి సంచలనం సృష్టించిన విషయం తెల్సిందే. అవసరమైతే ఓటర్ల అవసరాలను గుర్తించి వారిని డబ్బుతో కొనేయాలని కోమటి జయరాం తోటి ఎన్ఆర్ఐలకు హితబోధ చేసిన విషయం చూశాం. అలాంటి కరుడుగట్టిన పార్టీ నేత కోమటి జయరాంకు చంద్రబాబు సర్కార్ నార్త్ అమెరికా ఏపీ ప్రతినిధిగా పదవిని కట్టబెట్టింది.ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభకు దేశ అత్యున్నత పదవి సీజేఐగా పనిచేసినటువంటి జస్టిస్ ఎన్వీ రమణ హాజరవడం పూర్తిగా అభ్యంతరకరమే.పైగా ఆ సభలో జస్టిస్ రమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి బాగా కష్టపడిన కోమటి జయరాం వంటి కార్యకర్తలు,నేతలను చంద్రబాబు గుర్తించి పదవులు ఇవ్వాలని బహిరంగంగా సూచించారు.ఓ రాజకీయ పార్టీ అంతర్గత వ్యవహారాలను ఓ మాజీ చీఫ్ జస్టిస్‌గా పనిచేసిన వ్యక్తి బహిరంగ వేదికల మీద మాట్లాడం వింతగా ఉంది.దేశ అత్యున్నత న్యాయస్థానానికి అత్యుతన్న పదవి సీజేఐ హోదాలో పనిచేసిన వ్యక్తి ఓ రాజకీయ పార్టీ నేతలకు పదవులు ఇవ్వండని బహిరంగంగా రికమండ్ చేయడం ఏంటి? అసలు జస్టిస్ రమణకు తెలుగుదేశం పార్టీకి సంబంధం ఏంటి? ఆయన పదేపదే ఇలా ఓ కుల సమావేశాలు,రాజకీయ పార్టీ సమావేశాల్లో పాల్గొనడం ఏంటనే ప్రశ్న సర్వత్రా వ్యక్తమవుతోంది.ఆయన దేశ అత్యున్నత న్యాయ స్థానానికి అత్యున్నత హోదాలో కూర్చున్న విషయంలో ఏదైనా ఎవరికైనా విశ్వాసాన్ని చూపెడుతున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ఎందుకంటే కోమటి జయరాం అభినందన సభలో ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో మనకు సాయం చేసిన వారిని గుర్తించుకోవాలని,వారిని కాపాడుకోవాలని వ్యాఖ్యానించారు.ఇప్పుడు దేశం అత్యున్నత హోదా తనకు దక్కడంలో ఎవరు సాయం చేశారో..ఎవరిని గుర్తించుకుంటున్నారో తెలియదు కానీ జస్టిస్ రమణ మాత్రం తనలో ఉన్న విశ్వాసాన్ని, ఆవేదనను పదేపదే వెళ్ళగక్కుతూనే ఉన్నారు.అసలు ఓ పార్టీ నేత సభకు హాజరవ్వడమే అనైతికం కాగా ఓ పార్టీనేతకు పదవి ఇవ్వాలని ఓ రాజకీయ పార్టీ అధినేతకు బహిరంగంగా సూచించడం ఏంటి? అనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.పదవిలో ఉన్న సమయం.. పదవీ విరమణ అనంతర సమయంలో కూడా ఎంతో హుందాగా వ్యవహరించి రాగద్వేషాలకు అతీతంగా ఉండాల్సిన జస్టిస్ రమణ ఇలా ఓ ప్రాంతీయ పార్టీకి సలహాలిచ్చే స్థాయిలోకి వెళ్ళడం నిజంగా విచారకరం.ఎందరో మహానుభావులు దేశ అత్యున్నత హోదాలను అధిరోహించి వాటి గౌరవాన్ని కాపాడిన చరిత్రలు ఎన్నో చదువుకున్నాం.కానీ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టుకు సీజేఐగా పనిచేసిన జస్టిస్ రమణ ఎందుకో ఆ గౌరవాన్ని నిలపడంలో విమర్శలపాలవడం బాధాకరం.పదవీ విరమణ అనంతరం దేశ అత్యున్నత స్థానాలను అధిరోహించిన వారు చేసే వ్యాఖ్యలు,వారి వ్యక్తిగత జీవిత వ్యవహారం రాన్ని కూడా ప్రజలు గమనిస్తూనే ఉంటారు.పదవీ విరమణ అనంతర నడకతీరు గత పనితీరుకు దర్పణంగా ఉంటుంది.ఇప్పుడు ఏ చిన్న పొరపాటు జరిగినా గత పనితీరుపై అనుమానాలు ముసురుకుంటాయి.ఇప్పుడు జస్టిస్ రమణ ఓ రాజకీయ పార్టీకి ఓ నేతకు పదవులు ఇవ్వాలని సలహాలిస్తున్నారంటే గతంలో ఆయన వివిధ సందర్భాలో ఇచ్చిన తీర్పులు సంబంధిత రాజకీయ పార్టీకి ఉన్న లింకులు ఏంటనే విషయాలమీద చర్చ వస్తుంది. నిజానికి అనేక వివాదాస్పద అంశాల మీద ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తనకు అనుకూలంగా తీర్పులు రాబట్టుకున్నారనే విమర్శలు ఎప్పటినుంచో ఉన్నాయి.కోర్టుల్లో స్టేలు తెచ్చుకోవడంలో ఆయనను మించిన వారు లేరనే వారంటారు.సర్గీయ నందమూరి తారకరామారావు నుంచి పార్టీ గుర్తును దక్కించుకునే దగ్గర నుంచి లిక్కర్ నిషేధ వ్యవహారం వరకూ అనేక సందర్భాల్లో విజయవంతంగా చంద్రబాబు నాయుడు బయటపడగలిగారు.ఈ విషయాల మీద ఇప్పటికీ అనేక ఆరోపణలు ఉన్నాయి.ఇప్పుడు మాజీ సీజేఐ జస్టిస్ రమణ నోటినుంచి వస్తున్న వ్యాఖ్యలకు ఈ ఆరోపణలకు లింకులు ఉన్నాయా అనే అనుమానాలు సర్వత్రా బలపడేలా ఉన్నాయి.ఏది ఏమైనప్పటికీ జస్టిస్ రమణ తీరు వివాదాస్పదంగా మారుతోంది.చంద్రబాబు నాయుడు స్కిల్‌స్కాంలో అరెస్ట్ అయిన సందర్భంలో ఇప్పటి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎన్ఆర్ఐ కోమటి జయరాం తన దగ్గరకు వచ్చారని చంద్రబాబు నాయుడు అరెస్ట్ విషయంతో పాటు అమరావతి రైతుల విషయంలో ఏదో ఒకటి చేయాలని అడిగారని స్వయంగా జస్టిస్ రమణే చెప్పడం గమనార్హం.అంటే ఒకపార్టీ నేత అరెస్ట్ అయితే ఆ పార్టీ నేతలు ఓ మాజీ సీజేఐతో సంప్రదింపులు జరపవచ్చా? ఒక్కసారి దేశ అత్యున్నత పదవిలో కూర్చున్న తర్వాత సామాన్యుడైనా..రాజు విషయంలో అయినా రాగద్వేషాలు, కులాలకతీతంగా నిష్పక్షపాతంగా ఉండాల్సిన ఓ న్యాయమూర్తే ఓ రాజకీయ పార్టీ నేతలు తనని కలుసుకునే అవకాశం ఇవ్వడం ఏం ధర్మమో జస్టిస్ రమణనే చెప్పాలి.స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు నాయుడు నిందితుడు.ఓ నిందితుడి తరపున పార్టీనేతలు సాయం కోసం సంప్రదించాలని వస్తే తిరస్కరించాల్సిన సందర్భంలో వారితో నిందితుడు చంద్రబాబు నాయుడిని ఎలా విడిపించాలని ఆలోచన చేయడం ఏ రకమైన నిష్పక్షపాత న్యాయమో మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణకే తెలియాలి.ఏది ఏమైనప్పటికీ జస్టిస్ రమణ తీరు వివాదాస్పదంగా ఉంది.దేశ అత్యున్నత న్యాయ స్థానానికి అత్యున్నత హోదాలో పనిచేసిన వ్యక్తి ఇలా ఓ ప్రాంతీయ పార్టీకి సలహాలిచ్చే స్థాయిలోకి దిగజారడం విచారకరం..ఇలాంటి చర్యలతో ఆ పదవుల గౌరవానికి భంగం కల్గించేవే.ఇప్పటికైనా జస్టిస్ ఎన్వీ రమణ తను హాజరయ్యే కార్యక్రమాలు, చేసే వ్యాఖ్యానాల విషయంలో నియంత్రణ ఉంటే బాగుంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

.....................

మానసాని కృష్ణారెడ్డి
9618616110

---

# గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

**గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు**

**కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో ఇబ్బంది ఉంది**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, మార్చి14:** గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు వెల్లడించారు.శనివారం ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.3 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో 11 లక్షలు ఉజ్వల పథకం, 28 లక్షలు దీపం పథకం కింద ఉన్నాయని వెల్లడించారు. అదనంగా 7.5 లక్షల కమర్షియల్ కనెక్షన్లు కూడా ఉన్నాయని వెల్లడించారు.ప్రతి నెల రాష్ట్రంలో 58 లక్షల నుంచి 60 లక్షల వరకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి వివరించారు. ఇటీవల కొన్ని రోజులుగా ప్రజల్లో ఆందోళన కారణంగా బుకింగ్స్ రెట్టింపు అవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ గృహ వినియోగ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ సుమారు 2.5 లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతున్నాయని తెలిపారు. గత రెండు రోజులుగా కూడా ఎక్కువగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసినట్లు మంత్రి చెప్పారు.అయితే కమర్షియల్ సిలిండర్ల విషయంలో కొంత కొరత ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రోజుకు సుమారు 23 వేల కమర్షియల్ సిలిండర్లు అవసరం ఉండగా ప్రస్తుతం 6,200 మాత్రమే సరఫరా చేయగలుగుతున్నామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కమర్షియల్ సిలిండర్ల సరఫరా 20 శాతం పరిమితిలోనే జరుగుతోందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

---

# ప్రజల కోసమే.. ఆశీర్వాద యాత్ర



**కరీంనగర్, మార్చి 14 :** సమాజానికి మంచి చేయాలని, తమను గెలిపించిన ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడాలని కోరుతూ అంజన్న ఆలయానికి పాదయాత్రగా వెళ్తున్నామని కేంద్ర హోం శాఖ సాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఉదయం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం వద్ద అంజన్న ఆశీర్వాద యాత్రను ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారుజ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ప్రజా ప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయం వద్దకు వస్తానని ఎన్నికల ప్రచార సభల్లో ప్రకటించామన్నారు. దానికనుగుణంగా పార్లమెంట్ పరిధిలోని వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, వార్డు సభ్యులతో కలిసి మహాపాదయాత్ర చేపడుతున్నామన్నారు. నిత్యం కొలిచే మహాశక్తి అమ్మవారి ఆలయం నుంచే కొండగట్టుకు ఆధ్యాత్మిక యాత్రను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పదో తరగతి విద్యార్థులు ఆందోళనకు గురి కావద్దని, కష్టపడి చదివారని, ఇష్టపడి రాయాలన్నారు. పదో తరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఇబ్బందులు లేకుండాపాదయాత్ర చేపట్టాలని సూచించారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో శనివారం నిర్వహించిన పదవ తరగతి ఫైనల్ మొదటి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.జిల్లా లో(34 పరీక్షా కేంద్రాలలో 7307మంది విద్యార్థులకు గాను 99.89 హాజరుశాతంతో 7299 మంది విద్యార్థులు హాజరైనారు.8 మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారు.రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) శివనగర్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నెహ్రూనగర్ సిరిసిల్ల పరీక్షా కేంద్రాలను, జిల్లా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) గీతానగర్



సిరిసిల్ల పరీక్షా కేంద్రం, రెండు ఫ్లైయింగ్ స్కాడ్ బృందాలు 10 పరీక్షా కేంద్రాలను సందర్శించారు.మొదటిరోజు పరీక్ష సజావుగా సాగిందని జిల్లా విద్యాధికారి డాక్టర్ బి జగన్ మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో వైద్య పరీక్షలు

**వాస్తవం : ఇల్లంతకుంట**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన –ప్రగతి ప్రణాళిక 99 ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రత్యేక వైద్య నిపుణుల శిబిరం నిర్వహించారు.ప్రత్యేక వైద్య నిపుణులైన స్త్రీల వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, ఎముకల, నేత్ర, దంత వైద్య నిపుణులు మరియు జనరల్ ఫిజీషియన్ లను ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు.స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులతో గర్భిణీ స్త్రీలను పరీక్షలు, క్యాన్సర్ సంబంధిత వ్యాధుల పరీక్షలు, నేత్ర సంబంధిత పరీక్షలను నిర్వహించారు.జనరల్ ఫిజీషియన్ సంబంధించిన వ్యాధులను 296 వ్యాధిగ్రస్తులకు



పరీక్షలు నిర్వహించి, టిబి వ్యాధి గురించి పొగాకు వాడడం తగ్గించాలని అవగాహన కల్పిస్తూ, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రేమ్ కుమార్, సూపర్ వైజర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు పై అడవి పందులు దాడితీవ్ర గాయాలు

**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గడ్డిలచ్ఛపేట గ్రామానికి చెందిన పొట్టోల్ల శ్రీనివాస్ రోజువారిగానే ఉదయం పొలానికి వెళ్ళగా పొలం వద్ద దాడి చేసిన అడవి పందులు.గాయాలతో ప్రాణాలతో బయట పడ్డ శ్రీనివాస్.



## హ్యాండ్బాల్ రాష్ట్రస్థాయికి కాటారం ట్రైబల్ వెల్ఫేర్ క్రీడాకారుల ఎంపిక



**వాస్తవం : కాటారం**

హైదరాబాదులోని చింతల్ బస్తీలో ఈ నెల 13 నుండి 15 వరకు నిర్వహిస్తున్న సీనియర్ మెన్ రాష్ట్రస్థాయి హ్యాండ్బాల్ పోటీలకు కాటారం ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలకు చెందిన క్రీడాకారులు ఎంపిక కావడం విశేషం.కళాశాల విద్యార్థులు ఎల్. చరణ్, ఎం. శివబాలాజీ తమ ప్రతిభను చాటుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఇదే సందర్భంగా కరీంనగర్ జిల్లా జట్టుకు కోచ్‌గా మూల వెంకటేష్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. రాష్ట్రస్థాయి పోటీలకు కళాశాల క్రీడాకారులు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం,పీడీ కుడిమేత మహేందర్, పీఈటీ మంతెన శ్రీనివాస్ క్రీడాకారులను అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.






# రామగుండం సుందరీకరణే ప్రధాన లక్ష్యం

**రామగుండం మేయర్ మహంకాళి స్వామి**

**వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి**

మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణ సుందరంగా తీర్చిదిద్దాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణ శుభ్రపరిచే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటా,బయటా స్వచ్ఛంగా ఉంచుకోవాలనే ఆలోచనతో కార్యాలయ ఆవరణ పరిశుభ్ర పరిచే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు . నిత్యం వందలాది ప్రజలు సందర్శించే నగర పాలక సంస్థ కార్యాలయం పరిసరాలు పరిశుభ్రంగా ఆహ్లాద కరంగా కార్పొరేట్ కంపనీ కార్యాలయం తరహాలో ఉంచాలని అన్నారు.. కార్యాలయం చుట్టూ ప్రకృతి రమణీయమైన ఉద్యానవనాలు పెంచాలని అన్నారు. కార్యాలయం లోపల కూడా చిత్తు కాగితాలు,ఫైళ్ళ దొంతరలు లేకుండా అల్మారాలలో సర్దుకోవాలని అన్నారు.అమృత్ మిత్రల సహకారంతో కార్యాలయం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించారు.కాగా అంతకు ముందు డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య,స్థానిక కార్పొరేటర్ చిదురాల నాగరాజుతో కలిసి తెల్లవారుఝామున ఆయన 52 వ డివిజన్ కళ్యాణ్ నగర్ , కాకతీయ నగర్ లలో పర్యటించారు , ఊర్వశి థియేటర్ సమీపంలో కొనసాగుతున్న మురుగు నీటి కాలువల్లో పూడిక తొలగింపు పనులను పరిశీలించారు. కాలువ పరిసర ప్రాంత వాసులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.పెద్ద కాలువ నుండి దుర్గశీధశీ రాకుండా 2 ఎ మోరీ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయించి సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి చేయిస్తామని ఎంఎల్ఎ రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారని అన్నారు. .తమ వీధిలో రోడ్డు సరిగా లేదని కొంత మంది దృష్టికి తీసుకురాగా రెండు నెలల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోను ప్రజలు చెత్త బహిరంగ ప్రదేశాలలో కాలువల్లో పడ వేయకూడదని మునిసిపల్ సిబ్బందికి అందించి సహకరించాలని కోరారు. యాభయ్ రూపాయలు చెల్లిస్తే నెలంతా చెత్త తీసుకువెళ్లడానికి మునిసిపల్ సిబ్బందికి ఇంటి ముందు వస్తున్న నేపథ్యంలో చెత్త బయట పడవేసే వారికి ఇక ముందు జరిమానాలు విధించడం జరుగుతుందని అన్నారు.ఎంఎల్ఎ రాజ్ ఠాకూర్ ఆశయం మేరకు స్వచ్ఛ రామగుండం సాధన లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. కాగా ఈ సందర్భంగా ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మించుకుంటున్న లబ్దిదారు వెంక



టేష్‌ను అభినందించారు.ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు చేయడాన్ని రామగుండం శాసన సభ్యులు ఎంఎస్. రాజ్ ఠాకూర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అన్నారు.మొదటగా స్థలం ఉండి ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయిస్తున్నారని అన్నారు.స్థలం లేని వారికి స్థలం చూయించి ఇల్లు నిర్మించే ప్రయత్నం కూడా కొనసాగుతున్నదని అన్నారు. డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్ లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ఎస్.ఇ.గురువీర,ఇ ఇ.పి వి రామన్,డి.ఇ షాభాజ్ ,ఎ ఇ లు తేజస్విని,జమీల్,టి పి ఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,మెప్మా సి ఓ లు,ఆర్ పి లు పాల్గొన్నారు.

# గృహ అవసరాలకు సైతం మొక్కలు పెంచాలి

మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

జి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జి

ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా

నర్సరీల్లో పరిశీలన

వాస్తవం : సిరిసిల్ల

గృహ అవసరాలకు సైతం ఉపయోగపడే మొక్కలను నర్సరీల్లో పెంచాలని మున్సిపల్ అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని సాయి నగర్, జే పీ నగర్ లో సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలను కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా నర్సరీల్లో ఎన్ని రకాలు, ఎన్ని మొక్కలు పెంచుతున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీ మొత్తం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలోని నర్సరీలో రోడ్ల వెంట, అలాగే



ఇతర చోట్ల నాటే మొక్కలతో పాటుగా గృహ వినియోగానికి ఉపయోగపడే మొక్కలు సైతం పెంచాలని సూచించారు. మునగ, పండ్ల, ఇతర రకాల మొక్కలను నర్సరీల్లో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో మొక్కలకు నీటిని పడుతూ సంరక్షించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళిక ప్రకారం మొక్కలను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ఆర్ డిఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

### గోవాలో సీనియర్ జర్నలిస్టుల

# తొలి జాతీయ కౌన్సిల్ సమావేశాలు ప్రారంభం

వాస్తవం : జైపూర్

గోవాలోని సైన్స్ మ్యూజియంలో శనివారం సీనియర్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తొలి జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేశంలోని పలు రాష్ట్రాల నుండి సీనియర్ జర్నలిస్టులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యుత్ మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీపాద యశో నాయక్‌కు ఫెడరేషన్ డైరీను అందజేసి తెలంగాణ రాష్ట్రానికి చెందిన జర్నలిస్ట్ ప్రతినిధులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రతినిధులుగా శ్రీ ఆనందం పులిపలుపుల, శ్రీ చిర్రా శ్రీనివాస్, శ్రీ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, డా. మహ్మద్ రఫీ, పరకాల సమ్మయ్య గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఐతీ. శివ ప్రసాద్ రెడ్డి



పాల్గొన్నారు. జర్నలిజం రంగ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమం, మీడియా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై ఈ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో చర్చలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ జర్నలిస్టుల మధ్య అనుభవాల పంచుకోవడం, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలు సమావేశాల ప్రధాన లక్ష్యాలుగా నిర్వాహకులు తెలిపారు

# స్విమ్మింగ్ అసిస్టెంట్ కై దరఖాస్తుల స్వీకరణ

వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లాలోని సింగరేణి ఏరియాగా పిలువబడే మందమర్రి ఏరియా సి.ఈ.ఆర్ క్లబ్ నందు గల స్విమ్మింగ్ పూల్ లో పనిచేయుటకు మందమర్రి సింగరేణి ఉద్యోగుల నుండి స్విమ్మింగ్ అసిస్టెంట్ కొరకు దరఖాస్తులు కోరడమైనది. స్విమ్మింగ్ అసిస్టెంట్‌గా పనిచేయుటకు కావాల్సిన అర్హతలు,

1). స్విమ్మింగ్ నేషనల్ లైఫ్ సేవింగ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. 2). సింగరేణిలో ఐదు సంవత్సరాల సర్వీసు కాలపరిమితి నిండుండాలి. 3). జనరల్ అసిస్టెంట్లు సర్ఫేస్ మాత్రమే అయ్యుండాలి. పైన తెలిపిన అర్హత గల ఉద్యోగులు మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయం ఏరియా పర్సనల్ డిపార్టుమెంట్ నందు దరఖాస్తు చేసుకోగలరని ఏరియా డీజీఎం పర్సనల్ సిహెచ్. అశోక్ ఒక ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేదీ: 18.03.2026 గా తెలియజేశారు.

# ఇఫ్తార్ విందులో రాష్ట్ర ప్రభుత్వ విప్



వాస్తవం : చందుర్తి

రంజాన్ మాసం సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో శనివారం సాయంత్రం నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందులో విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సమానత్వం, పరస్పర సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# గ్రామ రక్షణకు బొడ్రాయి ప్రతిష్టాపన

### తోకల శ్రీనివాస్ రెడ్డి



వాస్తవం : రాజేంద్రనగర్

గ్రామ ప్రజలను సుభిక్షంగా ఉంచి అంటు వ్యాధులు కరువు కాటకాలు రాకుండా రక్షించే గ్రామ దేవత రూపం బొడ్రాయి (నాభిశిల) అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డిఅన్నారు. శనివారం మైలార్దేవ్ పల్లి గ్రామంలో జరిగిన బొడ్రాయి (నాభి శిల) ప్రతిష్టాపన మహోత్సవ పూజా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పండుగ కార్యక్రమంలో పాలు పంచుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. శరీరానికి నాభి ఎలాగో ఊరికి బొడ్రాయి కేంద్ర బిందువు అని చెప్పారు. అంతేకాకుండా గ్రామ సమతుల్యతకు గ్రామ శక్తికి మూలమని అనాదిగా వస్తున్న నమ్మకమని తెలియజేశారు. బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయ కమిటీ సభ్యులు ఏ.కృష్ణ యాదవ్, రావుల భాస్కర్, కాష్మాని, అనిల్ మదిరాజ్, శశిధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బాల్రెడ్డి, దేవులపల్లి దాసు, నర్సింగ్, నరేందర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, బాబు, బొమ్మరాజు, నరసింహ, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# షేక్ పెట్‌లో మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించిన ప్రీతి

వాస్తవం : జూబ్లీహిల్స్

1908లో న్యూయార్క్ లో మహిళా కార్మికులు తమ హక్కుల కోసం (తక్కువ పనిగంటలు, మెరుగైన జీతం, ఓటు హక్కు) చేసిన పోరాటాల స్ఫూర్తితో ఇది మొదలైంది. అలా పోరాటాల స్ఫూర్తితో మొదలైన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పెట్ భగత్ సింగ్ కమ్యూనిటీ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళ అధ్యక్షురాలు ప్రీతి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సూచనల మేరకు వారి సతీమణి వర్షా యాదవ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలు పుస్తకాల కవిత, ఖైరతాబాద్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు ఉషశ్రీ హాజరయ్యారు. వచ్చిన ముఖ్య అతిథులందరికీ శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ప్రీతి. ఈ సందర్భంగా వర్షా యాదవ్ మాట్లాడుతు మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పుస్తకాల కవిత మాట్లాడుతూ మనందరికీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ తోడుగా ఉంటారని అన్నారు ఉషశ్రీ మాట్లాడుతూ ప్రతి ఒక మహిళ కలిసికట్టుగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రీతి మాట్లాడుతూ ద్వారా గ్రూపులను ఏర్పాటు చేసుకొని మీరు మీరు మీ కాళ్లపై నిలబడాలని



మహిళలను ఉద్దేశించి అన్నారు. గ్రూపు ఏర్పాటు చేసేటప్పుడు ఏమైనా ఇబ్బందులు వస్తే మేము మీకు సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భార్గవి, జ్యోతి, సోని, విజయలక్ష్మి, గీత, తో పాటు కవిత పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ఇవ్వండని అడుక్కునే దుస్థితి

**అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే, సీపీఐ సీనియర్ నాయకుడు చాడ వెంకట్ రెడ్డి**

వాస్తవం : హుస్నాబాద్

ప్రస్తుతం సంక్షేమ పథకాలు ఇవ్వండని ప్రజలు అడుక్కునే దుస్థితి పాలకులు కల్పించారని ఈ విధానం సరికాదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, సీపీఐ సీనియర్ నాయకుడు చాడ వెంకటరెడ్డి అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటం తో నైజాం సర్కార్ తో పోరాడి పేదలకు విముక్తి చేసి రా జాకార్ల తుపాకి తూటాలకు బలైపోయిన అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతి రెడ్డి సహా 10 మంది పోరాట యోధులు నెలకొరిగి మార్చి 14 కు 78 ఏండ్లు గడుస్తు న్నా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలకు గత పాలకుల వైఖరి మూలంగా తగిన గుర్తింపు రాలేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తగిన గుర్తింపు, అమరవీరుల స్మృతి వనం ఏర్పాటుకు చేసి అమరవీరుల కుటుంబాలకు తగిన గుర్తింపు ఇచ్చేందుకు ముఖ్య మంత్రి కృషి చేయాలని, తె లంగాణ అమరవీరుల ట్రస్టు చైర్మన్ చాడ వెంకటరెడ్డి అన్నారు.శనివారం మహ్మదపూర్ గ్రామంలో అమరవీరుల స్మారక స్థూపంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఎర్రజెండా ఎగురవేశారు.అనంత భూషణ గట్ల ల్లో అసువులు బాసిన సమరయోధుల సమాధుల వద్ద అ లాగే మహ్మదపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల వెంకన్న కు ఈ సందర్భంగా పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిం చారు.అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ…అనాడు భూమి కోసం, భుక్తి ,విముక్తి కోసం పోరాటం చేసిన వీరయోధుల ఫలితంగానే నేడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని ఆ నాటి త్యాగధనులు సీపీఐ చేసిన పోరాటల ఫలితంగానే తెలంగాణలో లక్షలాది ఎకరాల భూమిని పొందిన చరిత్ర వుందని అన్నారు. ఎర్రజెండా నాయకులు వివిధ పార్టీలుగా విడిపోవడం వల్ల దేశంలో నేడు పేద లకు సంక్షేమ పథకాలు అందడం లేదని ఎర్రజెండాలు ఏకం కావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. నేడు సంక్షేమ పథకాలు ఇవ్వండని ప్రజలు అడుక్కునే దుస్తితి సరికాదని పాలకులు అధికారులు అర్హులైన వారికి పింఛన్లు, ఇండ్లు,రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఏప్రిల్ లో గడప గడపకు సీపీఐ పేరుతో సమస్యలు లేవ నెత్తి ప్రజా పోరాటాలకు శ్రేణులు సిద్ధం కావాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సీపీఐ కార్యద ర్శి పంజాల శ్రీనివాస్,హుస్నాబాద్ నియోజకవర్గ సీపీఐ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, చిగు రుమామిడి మాజీ జడ్పీటీసీ సభ్యులు అందేస్వామి,సిద్దిపేట జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్,జిల్లా కార్య వర్గ సభ్యులు అందే అశోక్,అనభేరి కుటుంబ సభ్యులు తుల వాసంతి మధుసుదన్ రావు,తుల శ్రీదేవి సుధాకర్ రావు,జంగల్ కరుణ,సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజివరెడ్డి,గూడ పద్మ, జనగాం రాజ్ కుమార్, పొదిలకుమరస్వామి ,నియోజకవర్గ నాయకులు బత్తుల బాబు,బొనగిరి శంకర్ గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల మెగిలయ్య,మాజీ ఎంపిటిసి సభ్యులు పిట్టల సుధాకర్, అయిలేని మల్లారెడ్డి,పిట్టల ప్రసాద్,మౌటం బాలయ్య,పిట్టల బాలయ్య, జంగ విజయ,దొంతరవేని రంజిత్ ఏఐవై ఎఫ్ నాయకులు వెల్పుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.





# కవ్వంపల్లికి ఘన స్వాగతం

వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల ఎక్స్ రోడ్ లో మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు,రైతులు.కాళేశ్వరం 11వ ప్యాకేజి పరిధిలోని ఎల్ ఎం4, ఎల్ ఎం-6 కాల్వ పెండింగ్ పనులకు రూ.3.19 కోట్లను మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన రైతులు.జిల్లెల్ల ఎక్స్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కవ్వంపల్లి, కాంగ్రెస్ నేతలు..ప్రజా ప్రభుత్వంలో రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారికి అండగ ఉంటామని పేర్కొన్న ఎమ్మెల్యే.అనంతరం తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు నాగేశ్వర్ రావ్,శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇం చార్జ్ కేకే మహేందర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన నాయకులు, రైతులు.గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైనా కాల్వ పనులు ప్రజా ప్రభుత్వంలో ప్రారంభం కాబోతున్నాయని పేర్కొన్న టోనీ.రాబోయే కాలంలో ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరు అండగా ఉండలని పిలుపు నిచ్చారు.






సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక


# యాష్ వ్యవహారంపై వచ్చిన వార్తలు అసత్యం

## ఎస్టిపిపి అధికారులు

వాస్తవం : జైపూర్

జైపూర్: సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎస్టిపిపి)లో యాష్ నిర్వహణపై ప్రచురితమైన వార్తలను ఎస్టిపిపి అధికారులు ఖండించారు. ఈ మేరకు శుక్రవారం పత్రి కా ప్రకటన విడుదల చేశారు.యాష్ డిస్పోజల్ ప్రక్రి యలో భాగంగా ఫ్లై యాష్ను కాంట్రాక్టర్లు, పరిశ్రమ లకు ఇవ్వడం జరుగుతుం దని, బాటమ్ యాష్ను అండర్ గ్రౌండ్ మైన్స్కు సరఫరా చేస్తున్న ట్లు పేర్కొన్నారు.ఈ మొత్తం ప్రక్రియ కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ (మీవుఖీ), మినిస్ట్రీ ఆఫ్ పవర్ (మీశా) నిబంధనల ప్రకారం కార్పొరేట్ విధివిధానాల మేరకు పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు.పాండ్ లో ఉన్న సుమారు మూడు లక్షల టన్నుల ఫ్లై యాష్లో 2.10 లక్షల టన్నులను ఈ--ఆక్షన్ ద్వారా టన్నుకు రూ.10 చొప్పున డి.ఆర్.కె ఎర్త్ మూవర్స్కు కేటాయించామని చెప్పారు.మిగిలిన 90 వేల టన్నుల కోసం ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ ద్వారా 24 పరిశ్రమలకు అవకాశం కల్పించగా శ్రీ సాయి, ఐఎస్బి బ్రిక్స్, ఎస్ఆర్ఆర్ బ్రిక్స్ సంస్థలు ముందుకు వచ్చాయని తెలిపారు. వీరికి ఫ్లై యాష్ను ఉచితంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు.అయితే ఎస్ఆర్ఆర్ బ్రిక్స్ సంస్థ షావెల్ ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు యాష్ లిఫ్టింగ్ ప్రారంభించలేదని, పలుమార్లు సమాచారం ఇచ్చినా వాహనాలు ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. అలాగే డి.ఆర్.కె ఎర్త్ మూవర్స్ కూడా కేటాయించిన యాష్ను సమయానికి తరలించలేదని తెలిపారు.దీంతో ఫ్లై యాష్ పాండ్లో నిల్వలు పెరిగే పరిస్థితి ఏర్పడిందని, నిల్వలు పెరిగితే మీవుఖీ నుంచి జరిమానా విధించే అవకాశాలు ఉంటాయని అధికారులు వెల్లడించారు.అందువల్ల మిగిలిన యాష్ను చిన్న తరహా పరిశ్రమలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. స్థానిక మంత్రివర్యుల ఆదేశాలను ఎస్టిపిపి యాజమాన్యం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని స్పష్టం చేశారు.

